ఆంధ్రపత్రిక
చందా రేట్లు

	పోస్టాఫీసు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక నెలకు	15-40	—
మూడు నెలలకు	46-20	48-35
ఆరు నెలలకు	92-40	96-0
ఒక సంవత్సరానికి	184-80	193-40

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజాసినీవార్తలతో వెలువడుతున్నది. | తప్పక చదవండి

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు - సోమవారం - 22-2-1982 — సంపుటం : 68 — సంచిక : 318 పుటలు : 8 — వెల : 50 పైసలు — ★ HYDERABAD EDITION

రైలుటికెట్ రేట్లు 15శాతం హెచ్చింపు: రవాణాచార్జీకూ దిపాటి పెంచేఅవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

మంగళవారంనాడు పార్లమెంటుకు సమర్పించనున్న రైల్వే బడ్జెట్‌లో 10 నుండి 15 శాతం వరకూ ప్రయాణికుల చార్జీలూ, కొన్నిరకాల సరుకు రవాణా చార్జీలు ఒక మాదిరిగానూ పెంచబడవచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుత రైల్వే ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రైల్వేమంత్రి శ్రీ పి. సి. సేథి రు. 250 కోట్లనుండి రు. 300 కోట్ల మేరకు అదనంగా ఆదాయం, లభించే మేరకు ప్రతిపాదనలు చేయగలరని ఆసాంతుల్నారు.

ప్రయాణికుల చార్జీల హెచ్చింపు తరగతిని బట్టి, దూరాన్ని బట్టి వారవచ్చునీ, అంటే అన్నితరగతుల ప్రయాణపు చార్జీలూ పెంచబడటం మాత్రం ఖాయమని తెలుస్తున్నది. ప్రయాణికుల చార్జీ సగటున 15 శాతం పెంచబడవచ్చు.

రవాణా చార్జీలు ఒకసారిగా పెంచబడవచ్చునని, ఈ హెచ్చింపు యాంచుమించు 5 శాతం వుండవచ్చునీ తెలుస్తున్నది. అయితే పలురకాల సరుకులు ఈ చార్జీల పెంపు నుంచి మినహాయించబడవచ్చు.

రైల్వేలలో 2150 లక్షల టన్నుల మేరకు సరుకు రవాణా జరగాలని గత సంవత్సరం లక్ష్యంగా నిర్ణయించబడింది. అయితే ఈ లక్ష్యానికి మించి 50 లక్షల టన్నుల సరుకుల రవాణా జరుగగలదని ఆశిస్తున్నది. ఇది ఒకరికార్డు కాగలదు. ఇంతకుముందు 2120 లక్షల టన్నుల రవాణా 1976—77 లో జరిగింది. ఇంతవరకూ అది రికార్డు.

కిలోమీటరు రైలుమార్గంపై రవాణా అయ్యే సరుకు బరువు ప్రకారం అంచనా వేసిన ఈ సంవత్సరంలో 165 శతకోటి టన్నుల సరుకు రవాణా అయిందనీ, ఇది క్రిందటి రికార్డు కన్న 20 శతకోటి టన్నులు అధికమనీ రైల్వే వర్గాలు చెప్పాయి.

రైలు వాగన్లను మేరైన స్థితిలో వుంచుటానికి కొత్తబడ్జెట్‌లో అదనపు నిధులు సేకరించబడవచ్చు. రైలువాగన్లలో 30 శాతం మరమ్మతులు చేయవలసిన స్థితికి చేరుకున్నాయి.

కరువుబత్తెం పెరిగే అవకాశం వున్నందున అందు నిమిత్తం కూడా కొంత నిధిని సమకూర్చవలసి వుంది. అంతేకాకుండా డీజిల్ ధరలు పెరుగుదలను నిలుపుదలచేయటానికి కూడ రైల్వేలు సిద్ధపడవలసి వుంది.

రైల్వే మార్గాల విద్యుదీకరణ జరిగిన కొద్దీ ఆయా రాష్ట్రాలు విద్యుచ్ఛక్తి వాడకాలకు రేట్లు హెచ్చిస్తే, ఆ ఖర్చునుతట్టుకోవడానికి కూడా రైల్వేలు సిద్ధంగా వుండాలి. ఉత్పత్తిలో నుండివడిన రైల్వే బోనస్ కూడా ఈ సంవత్సరం బాగా పెరుగగలదు. ఈ సంవత్సరం సిబ్బంది సామర్థ్యంలో పెరిగిన ఆదాయం దాదాపు రు. 300 కోట్లు. అందువల్ల ఈ ఏడు 30 రోజుల వేతనం మాత్రమే బోనస్‌గా యివ్వబడింది. క్రిందటి సంవత్సరం 2 రోజుల వేతనం మాత్రమే బోనస్‌గా యివ్వబడింది.

ఢిల్లీలో పట్టపగలు బాంక్ దోపిడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:

దక్షిణ ఢిల్లీ మహారాణి బాగ్‌లోని కెనరా బాంకునుండి ఊరేజు మధ్యాహ్నం కొంతమంది దుండగులు 8 లక్షల రూపాయల అపహరించి పరారైనారు.

బాంకు ఉద్యోగులకు పిస్తోలు చూపి బెదిరించి వీరు పరారైనట్లు పోలీసులు తెలిపారు.

నలుగురు లేదా ఐదుగురు యువకులు బాంకులో వచ్చి బాంకు ఉద్యోగిని ఒకరిని కలవాలన్న నెపంతో బాంకులోకి ప్రవేశించారు. ఆదివారంపూట కూడా పనిచేసే ఈ బాంకులో లాటీ జరుగుతున్న సమయంలో ముగ్గురు మహిళలతో సహా 23 మంది ఉద్యోగులున్నారు. దుండగులు బ్యాంకులో ప్రవేశిస్తూనే పిస్తోలు చూపి వారందరినీ మెయిన్ హాలులో గోడ దగ్గరకు వరుసగా నిలబెట్టి కదలకుండా చేశారు.

అటు తర్వాత మేనేజరు, క్యాషియర్ కూర్చొని పక్కబల్లీగా వుండే రూమ్‌లోకి ప్రవేశించి వారిని పిస్టళ్ళతో బెదిరించి జజానా తెలిసించి 8 లక్షల రూపాయలను మూటకట్టుకున్నారు.

దుండగులు తాము వచ్చిన కారునుదోపిడీ చేసిన బ్యాంకుకు కొద్దిదూరంలో, కాలిందీ కాలనీ సమీపంలోతగులబెట్టి మరో కారులో పరారయినారనని పోలీసులు తెలిపారు.

సమాచారం తెలియడంతోనే పోలీసు ఉన్నతాధికారులు బ్యాంకుకు వచ్చారు. తక్షణం వివిధ ప్రాంతాలలో అప్రమత్తతగా ఉండవలసిందిగా లలీకాలు జారీ చేసి ఇతర రాష్ట్రాల పోలీసులకు కూడా తెలియజేశారు. గాజియాబాద్, మీరట్‌లకు పోలీసు బృందాలు వెళ్ళినాయి. ఢిల్లీ లోపల పోలీసు కమిషనర్ శ్రీ బి. జరంగ్ లాల్ కూడా దోపిడి జరిగిన స్థలాన్ని సర్వేక్షించారు. వారెంట్ నేర పరిశోధనశాఖ నిపుణులున్నారు. (హి. స.)

సెలవు

ఫిబ్రవరి 22 వ తేదీ సోమవారం "మహా శివరాత్రి" సందర్భంగా మా కార్యాలయముగకు సెలవు కనుక 23 వ తేదీ మంగళవారం పత్రిక వెలువడదు.

బిజినెస్ మేనేజర్

★ తలపాగా తెచ్చిన తంటా

న్యూయార్క్ యూనివర్సిటీ అంటే పాఠశాలలో చదివే విద్యార్థులు, విద్యార్థులందరూ వేసుకొనే ఒకే రకమైన దుస్తులు. ఆ దుస్తులనుబట్టి వారు పాఠశాలలో చదివేది స్పష్టంగా తెలుస్తుంది. దీనిలో జాతి మతకులాల ఆచారాల ప్రసక్తే లేదు. వాస్తవిక పరిస్థితి ఇట్లా ఉండగా, లర్నింగ్‌హిల్స్‌లోని ఒక స్కూలు హెడ్ మాస్టరు తన స్కూలులో చదువుతున్న ఒకపిల్లవాడు తలపాగా పెట్టుకొనిరాగా ఇంటికి పంపేశారు. దానికి ప్రధానోపాధ్యాయుడు జాతి భేదభావం వల్ల తప్పనే చెప్పాడని, భారతీయసంఘం అధ్యక్షుడు కేసుపెట్టగా ప్రధానోపాధ్యాయుడిది తప్పులేదని స్కూలు నిబంధన ప్రకారం ఆచిహ్నంగేలేదని తప్పుడు కేసు పెట్టినందుకు భారతీయ సంఘం అధ్యక్షుడు రూ.90వేల డిమేజస్ క్రింద చెల్లించాలనీ కోర్టుతీర్పు నిచ్చింది.

★ స్పీడ్ బ్రేకర్‌లా, పెర్ బ్రేకర్లా

విశాఖపట్నం, ఫిబ్రవరి 21 :

పాఠశాలలు ఎక్కువగా ఉన్నచోట్ల విద్యార్థులు తిరుగుతూవుంటారని, వేగంగా వచ్చే వాహనాలకారణంగా ప్రమాదాలు జరుగగలవన్న దుండుకు చూపులో రోడ్లపైఅక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లను వేయడం మామూలే!

కాని ఇటీవలనే పీడబ్ల్యు.డి.,ఆర్. అండ్ బి. డిపార్టుమెంటు వారు పద్ధతిలో వేసిన ఈ స్పీడ్‌బ్రేకర్లు వాహనాల పెర్లను పంచర్ చేసి, అసలు వాహనాలు కదలకుండా చేసేందుకు ఉపయోగ పడతాయని అనిపిస్తోంది.

ఈస్పీడ్ బ్రేకర్లన్నీకూడాడాంబర్‌తో కాని, సున్నపు కంకరతో కాని నింపక పోవడం వల్ల, ఆకంకర రాళ్ళు మెత్తనవి నిక్కబొడుచుకొని, రోడ్డుపైన నడిచివెళ్ళేవారి కాళ్ళకు బాధ కల్గించడమేగాక, సైకిళ్ళు,రిక్షాలకు కూడా ఇబ్బందినే కలుగ జేస్తున్నాయి.

ఈస్పీడ్ బ్రేకర్లుకూడా దాదాపు 7,8, గజాల పొడవూ రోడ్డుపై ఉండడం వల్ల ఆశించిన ఫలితం కూడా కన్పించకపోవచ్చు. (హి. స.)

★ ఇంట్లో పిల్లలను ఆడించే భర్తలకు శెలవుతో జీతాలు

సెలవురోజు ఇంట్లో కూర్చుని ఇల్లాన్ని, పిల్లలనూ చూసుకోవచ్చునని మగవారికి వీలు కల్పించేచట్టం ఒకటి స్వీడన్‌లోఅమలులో ఉంది. మేమొక్కళ్ళమే ఎందుకు చూడాలి, మగవాళ్ళను కూడా ఈ పనికి పురమాయిస్తే సరి అని స్వీడన్‌లో మహిళలు అంటున్నారు.

భార్యలపీనుకివెడితేఇంట్లోపిల్లలను చూడటానికి తండ్రి ఇంట్లో ఉంటే ఇంటినిని ఇద్దరూ చూసుకోవచ్చునట. స్వీడన్ ఈ చట్టం చేసింది. మరేదేశం ఇటువంటిచట్టం చెయ్యలేదు. కాని ఎక్కువమంది ఈసెలవును వాడుకోవటంలేదట.

కలైడోస్కోప్

నీరా డంబరు లంటే నాకు ఇష్టమే గానీ, ఇంత నిరాడంబరంగా ఆఫీసుకొస్తే బాగోదు!

ఢిల్లీలో పేద దేశాల చర్చలు నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

లిబియా ప్రజల దేశాల (పేదదేశాల) అర్థికరంగంలో పరస్పర సహకారంపెంచాలనే ఆలోచనకు కార్యరూపం ఇవ్వడానికి సోమవారం ఇక్కడ ప్రారంభమయే సమావేశంలో 44 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ధనికా— నిర్ధనిక దేశాల మధ్య జరిగే చర్చల్లో గైర్హాజరవనున్న ఇరాక్ కూడా ఈ సమావేశంలో చర్చకు వస్తుందని కాని, పేద దేశాలు తమలో తాము సహకరించుకునే అంశానికే అధిక ప్రాముఖ్యం ఇస్తారని భావిస్తున్నారు. మొత్తం మూడు రోజుల పాటు ఈ సమావేశం జరుగుతుంది.

చైనా, కొరియా, క్యూబా, అర్జెంటీనా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ మంత్రులు, ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారు.

రైలు నదిలోపడి 8మంది దుర్మరణం

మద్రాసు, ఫిబ్రవరి 21 :

అల్లెప్పీ—హిల్‌గ్రోవ్ ఎక్స్‌ప్రెస్ ఆదివారం ఉదయం ఒక రైలు వంతెన పైనుంచి తూలి నదిలో పడటం వల్ల ఎనిమిది మంది మరణించారు. నిరీక్షణలో రైల్వే ఉద్యోగులే.

ఈ రైలుకు ఇంజను గాక ఒక రిజర్వుడు తరగతి పెట్టె, ఒకబోగ్గువాగన్ మాత్రమే వున్నాయి. ఈ కొండ ప్రాంతంలో ఇలాంటి ప్రమాదం జరగడం ఇదే ప్రథమం. పైకి ఎక్కుతున్న రైలు బ్రేకులు పడకపోవడమే జరిగింది. వంతెన మీదకు వచ్చిన తర్వాత బోల్తా కొట్టి నదిలో పడింది.

మరణించిన వారిలో డ్రైవరు, బ్రేకుమన్ ఇద్దరు, గార్డు, ఇద్దరు ఫైర్‌మన్, ఇద్దరు గాంగ్‌మన్ వున్నారు. డ్రైవరు ఇంకా దొరకలేదు. మిగిలిన ఏడుగురి దేహాలు నది నుంచి తీసినట్టు రైల్వే అధికారులు చెప్పారు.

ముస్లిం సంస్థలకు ఆర్. ఎస్. ఎస్. నాయకుని సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 21 :

దేశంలోని ముస్లిం సంస్థలు, వారికి ఏదైనా ఏదేశీ భయం ఉంటే, దానికి తమ మాతృభూమి పట్ల ప్రేమ చూపడానికే గాక, దేశంలో పేదరికి వ్యతిరేకంగా వినియోగించాలని ఆర్. ఎస్. ఎస్. ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేంద్రసింహా విజ్ఞప్తి చేశారు.

ఆదివారం రాత్రి నగరంలో ఒకసభలో ప్రసంగిస్తూ, తమిళనాడులోని మీనాక్షీపురంలో ఇటీవల హిందువులు, మహమ్మదీయుల మతం స్వీకరించడానికి ప్రధాన కారణం కులతత్వం, అస్పృశ్యత వంటి సామాజిక దురాచారాలేనని శ్రీ రాజేంద్ర సింహాజీ అన్నారు. సిగ్గుపోయేటి ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా వుండాలంటే కులతత్వాన్ని నిర్మూలించి ఏకాత్మతనిలయాన చెప్పారు.

ప్రజలలో ఐకమత్యం, క్రమశిక్షణ నెలకొల్పడం ఆర్. ఎస్. ఎస్. ప్రధాన లక్ష్యమని, దేశభక్తి, కర్తవ్యదీక్ష, సమర్పణ వంటి లక్షణాలను ప్రజలలో పెంపొందించడానికి ఆ సంస్థ కృషి చేస్తుందని శ్రీ రాజేంద్రసింహాజీ అన్నారు.

నవాబ్ పాలన ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి జనపథకాలధ్యక్షత వహించారు.

ఉద్యోగాలలో హరిజన, గిరిజన వర్గాల రిజర్వేషన్ పై కొత్త ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

ప్రభుత్వ ఉద్యోగాలలో హరిజన, గిరిజన వర్గాలకు కొత్తగా రిజర్వు చేయబడిన ఉద్యోగాలు, క్రిందటి సంవత్సరాలలో రిజర్వు చేయబడి భర్తీకాని ఖాళీలు హెచ్చుతం కలిపి ఒక రిక్రూట్‌మెంట్ సంవత్సరంలో నిర్వచిత ఖాళీలలో 50 శాతానికి యించుమించుగా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ఈ ఉత్తర్వు జారీ చేయబడింది.

లెజిస్లేటర్‌కే నాయకత్వం: నేడే ప్రధాని నిర్ణయం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు ప్రత్యేకంగా సమావేశమై ఇందిరా కాంగ్రెస్ లెజిస్లేచర్ పక్షం తన నిర్ణయాన్ని 24 గంటలలోగా ప్రకటించవచ్చు. లెజిస్లేచర్పార్టీకి చెందిన వారు ఆదివారం రాత్రి ఈ విషయం చెప్పడంవారు.

కొత్త ముఖ్యమంత్రిని నియమించే బాధ్యత కాంగ్రెస్ కాబోయే పార్టీ నిర్ణయం మేరకే ఎవరికి చేస్తారనీ, అటు అంధ్రప్రదేశ్ వారే కావచ్చునీ కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది. అయితే కేంద్రం నుండి మంత్రులెవ్వరనీ, ఎం. పి. లెవ్వరనీ రాష్ట్ర నాయకత్వానికి పంపే ప్రశ్న లేదని ఎఐసి వర్గాల వారు అంటున్నారు.

మరోవైపు శ్రీ టి. అంజయ్య వారసుని ఎన్నికకోసం ఢిల్లీలో కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యుల సమావేశం సూచించినట్లు కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యులు శ్రీ మదనగోపాల్, అర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ, పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. టి. తివారీ శ్రీమతి గాంధీలో కొద్దిసేపు చర్చించారు.

శ్రీ తివారీ హైదరాబాదు సమావేశానికి హాజరైన లెజిస్లేచర్ పక్షం పరిశీలకులలో ఒకరు.

టాంజానియా అధ్యక్షుడు శ్రీ జూలియస్ నైరేరీకి స్వాగతం ఇవ్వడానికి శ్రీమతి గాంధీ, శ్రీ తివారీ విమానాశ్రయానికి వచ్చారు.

(రేపటి సంచికలో చూడండి)

ఢిల్లీలో పేద దేశాల చర్చలు నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

లిబియా ప్రజల దేశాల (పేదదేశాల) అర్థికరంగంలో పరస్పర సహకారంపెంచాలనే ఆలోచనకు కార్యరూపం ఇవ్వడానికి సోమవారం ఇక్కడ ప్రారంభమయే సమావేశంలో 44 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ధనిక— నిర్ధనిక దేశాల మధ్య జరిగే చర్చల్లో గైర్హాజరవనున్న ఇరాక్ కూడా ఈ సమావేశంలో చర్చకు వస్తుందని కాని, పేద దేశాలు తమలో తాము సహకరించుకునే అంశానికే అధిక ప్రాముఖ్యం ఇస్తారని భావిస్తున్నారు. మొత్తం మూడు రోజుల పాటు ఈ సమావేశం జరుగుతుంది.

చైనా, కొరియా, క్యూబా, అర్జెంటీనా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ మంత్రులు, ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారు.

ఆయుధాల పోటీ పెరుగుదలపట్ల భారత్-టాంజానియా ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:

హిందూ మహాసముద్ర ప్రాంతంలో అయుధ పోటీ అధికం కావడం పట్ల భారత్, టాంజానియాలు రాత్రి ఇక్కడ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ ప్రాంతాన్ని హిందూ మహాసముద్ర ప్రాంతం శాంతి మండలం చేయించడానికి కలసి కృషి చేయడానికి ప్రతిజ్ఞ పూనాయి.

టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరీ గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ, హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఇప్పుడు మారణాయుధాల నిల్వలు పెరిగి పోవడాన్నిగురించి రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు నెలకొంటే, లేక తగ్గించి శాంతి మండలంగా, మార్చేందుకు రెండు దేశాలూ మరింత సహకరించి కృషి చేయడం అవసరమని ఆయన అన్నారు.

అధికార హోదాలో భారత్‌లో అయిదు రోజుల గడపేందుకు వచ్చిన శ్రీ నైరేరీ ఢిల్లీ విమానాశ్రయంలో ప్రసంగిస్తూ, కొనసాగుతున్న ఆయుధ పోటీ పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఆయుధ పోటీ ఆపడానికి ఈ ప్రాంతాన్ని శాంతి మండలంగా మార్చడానికి కలసి కృషి చేయగలమని ఆయన అన్నారు.

రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, లోక్ సభ సభాపతి, ఉపరాష్ట్రపతి శ్రీ వెంకటరామన్, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ నరసింహారావు తదితరులు ఈ విందులో పాల్గొన్నారు.

ఆఫ్రికా ఖండంలో నెలకొని వున్న పరిస్థితులు, ముఖ్యంగా నమీబియా సమస్యపట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఇరుదేశాధినేతలు, ఆఫ్రికా ఖండంలో శాంతి నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ప్రకటించారు.

ఆఫ్రికా ఖండంలో ఇటీవల జరిగిన పరిణామాలు, ముఖ్యంగా నమీబియా సమస్యపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫ్రికా ఖండంలో శాంతి నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ప్రకటించారు.

ఆఫ్రికా ఖండంలో ఇటీవల జరిగిన పరిణామాలు, ముఖ్యంగా నమీబియా సమస్యపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫ్రికా ఖండంలో శాంతి నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ప్రకటించారు.

రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, లోక్ సభ సభాపతి, ఉపరాష్ట్రపతి శ్రీ వెంకటరామన్, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ నరసింహారావు తదితరులు ఈ విందులో పాల్గొన్న

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ వారి కార్యాలయము, హైదరాబాద్.

No. 3/82 **టెండరు నోటీసు** తేది 16-2-82

ఈ క్రింద గల పనులను చేయుటకై పి. డబ్ల్యు. డి., మార్కెటింగ్ డిపార్టుమెంటు, జిల్లాపరిషత్‌లకు చెందిన రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లనుండి విడివిడిగా సీలు వేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (మార్కెటింగ్) హైదరాబాద్ వారిచే కోరబడుచున్నవి. టెండర్లను పై క్రింద 7వ కాలమునందు చూపిన ఇందుకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజినీరు (మార్కెటింగ్) వారి చిరునామాకు వ్రాసి వారి కార్యాలయమునకు తేది : 9-3-1982 మధ్యాహ్నము 3.00 గంటలవరకు చేరునట్లు పంపవలెను. వచ్చిన టెండర్లు అదేరోజున సా. 3-30 గంటలకు ఇందుకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజినీరు లేదా వారి కార్యాలయమునందు టెండరు దారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	మనవారు పని విలువ	ధరావతు సొమ్ము 2½% వంతున	ధరావతు సొమ్ము మరియు టెండరు షెడ్యూలు ఖరీదుకు డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలసిన వర్కుస్ ఇన్‌చార్జి	టెండరు షెడ్యూలు ఖరీదు	ఇందుకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీరు మార్కెటింగ్	పని పూర్తికి గడువు	కాంట్రాక్టు తరగతి	కాంట్రాక్టు స్వభావం
1	2	3	4	5	6	7	8	9	10
	కర్నూలు జిల్లా	రూ.	రూ.		రూ.				
1.	మార్కెట్‌యార్డు, కర్నూలు [కొత్త సైటు] లో 30×12 ఎం [100'×40'] సైజుగల గోదాము నెం. 1 నిర్మించుట.	79,500	1,990	అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, కర్నూలు	52	అసిస్టెంట్ ఇంజినీర్ (మార్కెటింగ్) ఇంటి నెం. 45/24-బి3, లోకోనగర్ కర్నూలు	నమూనా వెలలు	III మరియు అపై తరగతి	ఎల్.ఎస్.
2.	మార్కెట్‌యార్డు, ఆదోనిలో 30×12 ఎం సైజుగల తూకపు షెడ్ (Weighing Shed) నెం. నిర్మించుట.	42000	1,050	అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, ఆదోని	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
3.	ఆదోని వద్దగల మార్కెట్‌యార్డులో 30×12 ఎం సైజుగల డ్రయింగ్ ప్లాట్‌ఫారం నెం. 1 నిర్మించుట.	40500	1,010	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
4.	ఆదోని వద్దగల మార్కెట్‌యార్డులో 30×12 ఎం సైజుగల డ్రయింగ్ ప్లాట్‌ఫారం నెం. 2 నిర్మించుట.	40500	1,010	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
5.	ఆదోని వద్దగల మార్కెట్‌యార్డులో 30×12 ఎం సైజుగల తూకపు షెడ్డు నెం. 1 నకు ట్యూబులర్ ట్రస్సెస్ సమ్మెలు చేసి బిగించుట.		1,090	-డిటో-	52	-డిటో-	ఒక నెల	ఎస్.ఎస్.ఐ. యూనిట్లు మరియు ప్రఖ్యాతిగల సంస్థలు	ఎల్.ఎస్.
6.	కర్నూలు వద్దగల మార్కెట్‌యార్డులోని క్రొత్త సైటుకు ఉత్తరం వైపున ప్రహరిగోడ నిర్మించుట.	95000	2,375	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కర్నూలు	52	-డిటో-	3 నెలలు	III మరియు అపై తరగతి	ఎల్.ఎస్.
7.	కర్నూలు వద్దగల మార్కెట్‌యార్డులోని క్రొత్త సైటుకు పశ్చిమం వైపున ప్రహరిగోడ నిర్మించుట.	147000	3,675	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
8.	ఆత్మకూరు వద్దగల మార్కెట్‌యార్డులో 30 ఎం ×12 ఎం సైజుగల గోదాము నిర్మించుట.	89,320	2,250	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆత్మకూరు	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
9.	ఆత్మకూరు వద్దగల మార్కెట్‌యార్డులోని 30ఎం ×12 ఎం సైజుగల గోదాముకు స్టీల్ ట్యూబులర్ ట్రస్సెస్ మరియు రోలింగ్ షట్టర్స్ సమ్మెలు చేసి బిగించుట.		1,050	-డిటో-	52	-డిటో-	1 నెల	ఎస్.ఎస్.ఐ. యూనిట్లు మరియు ప్రఖ్యాతిగల సంస్థలు	ఎల్.ఎస్.
10.	ఆత్మకూరు వద్దగల మార్కెట్‌యార్డులో మూండు వైపు ప్రహరిగోడ నిర్మించుట.	89000	2,250	-డిటో-	52	-డిటో-	3 నెలలు	III మరియు అపై తరగతి	ఎల్.ఎస్.
11.	ఆత్మకూరు వద్దగల మార్కెటయార్డులో 100'×20' సైజుగల వతుకాల నెం. 1 నిర్మించుట.	26000	650	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
12.	ఆత్మకూరు వద్దగల మార్కెట్‌యార్డులోని 100'×20' సైజుగల వతుకాల నెం. 1 నకు స్టీల్ ట్యూబులర్ ట్రస్సెస్ సమ్మెలు చేసి బిగించుట.		450	-డిటో-	52	-డిటో-	1 నెల	ఎస్.ఎస్.ఐ. యూనిట్లు మరియు ప్రఖ్యాతిగల సంస్థలు	కె-2
13.	ఆత్మకూరు వద్దగల మార్కెట్‌యార్డులో ఆఫీసు భవనం నిర్మించుట.	136000	3,400	-డిటో-	52	-డిటో-	3 నెలలు	III మరియు అపై తరగతి	ఎల్.ఎస్.
14.	ఆత్మకూరు వద్దగల మార్కెట్‌యార్డులో, లోపలివైపు డబ్ల్యు. బి. ఎం. రోడ్లు ఏర్పాటు చేయుట.	170000	4,250	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
15.	ఆళ్లగడ్డ వద్దగల మార్కెట్‌యార్డులో వంపౌండ్ కం-వాటర్ పాడ్ ట్యాంకు నిర్మించుట.	23000	580	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆళ్లగడ్డ	52	-డిటో-	3 నెలలు	III మరియు అపై తరగతి	ఎల్.ఎస్.
16.	ఆళ్లగడ్డ వద్దగల మార్కెట్‌యార్డులో టాయిలెట్ బ్లాకు నిర్మించుట.	40000	1,000	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
17.	నంద్యాల వద్దగల మార్కెట్‌యార్డులో రైతుల విశ్రాంతి గృహం నిర్మించుట.	115000	2900	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నంద్యాల	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
18.	నంద్యాల వద్దగల మార్కెట్‌యార్డులో క్యాంటీను భవనం నిర్మించుట.	128000	3200	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
19.	ఆలూరు వద్దగల మార్కెట్‌యార్డులో మూండువైపు ప్రహరిగోడ నిర్మించుట.	75000	1900	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆలూరు	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
20.	ఆలూరు వద్దగల మార్కెట్‌యార్డులో స్త్రీలు మరియు పురుషులకై టాయిలెట్ బ్లాకులు నిర్మించుట.	39000	975	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
21.	పత్తికొండ వద్దగల మార్కెట్‌యార్డులో మూండు వైపు ప్రహరిగోడ నిర్మించుట.	42000	1050	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పత్తికొండ	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
	చిత్తూరు జిల్లా								
22.	పుంగనూరు వద్దగల మార్కెట్‌యార్డు నందలి 30 ఎం ×12 ఎం సైజుగల గోదామునకు ట్యూబులర్ ట్రస్సులు సరఫరా చేసి బిగించుట.	—	875	అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ పుంగనూరు	52	అసిస్టెంట్ ఇంజనీరు (మార్కెటింగ్) హెచ్.నెం. 20.4.27, మిట్టూరు, చిత్తూరు	ఒక నెల	ఎస్.ఎస్.ఐ. యూనిట్లు పేరుగల సంస్థలు	ఎల్.ఎస్.
23.	రాయలపేట వద్ద మార్కెట్‌యార్డు నందు గల 30 ఎం × 12 ఎం సైజుగల గోదామునకు ట్యూబులర్ ట్రస్సులు సరఫరా చేసి బిగించుట.	—	875	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్
24.	రాయలపేట వద్ద మార్కెట్‌యార్డు నందు గల 30 ఎం × 12 ఎం సైజుగల తూకం షెడ్డునకు ట్యూబులర్ ట్రస్సులు సరఫరా చేసి బిగించుట.	—	1,125	-డిటో-	52	-డిటో-	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్.
25.	రంపిచెర్ల వద్దగల మార్కెట్‌యార్డునందు గల (టెండరు షెడ్యూలు నందు చూపబడిన సైజుగల) 4 నంబర్ల గోదాములకు రోలింగ్ షట్టర్లు సరఫరా చేసి బిగించుట.	—	250	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పీలేరు	27	-డిటో-	-డిటో-	-డిటో-	కె-2
	కడప జిల్లా								
26.	ఎర్రగుంట్ల వద్దగల మార్కెట్‌యార్డులో నందుగల 4 నంబర్ల గోదాములకు (సైజు టెండరు షెడ్యూలు నందు తెలుపబడినది) రోలింగ్ షట్టర్లు సరఫరాచేసి బిగించుట.	—	250	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ లాపురం [ఎర్రగుంట్ల]	27	అసిస్టెంట్ ఇంజనీరు [మార్కెటింగ్] హెచ్.నెం. 4/393 రవీంద్రనగర్, కడప	1 నెల	ఎస్.ఎస్.ఐ. యూనిట్లు మరియు ప్రఖ్యాతిగల సంస్థలు	కె-2

చేనేత పారిశ్రామికులకు శిక్షణ కేంద్రాలకై విజ్ఞప్తి

వరంగల్, ఫిబ్రవరి 21: వరంగల్ పట్టణములోని పద్మశాలి చేనేత సహకార సంఘం, కొత్తవాడ, వరంగల్ కార్యాలయ ఆవరణలో విస్వ పీర్పాటు చేసిన చేనేత దినోత్సవములో వరంగల్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ సీపురి జనార్దన రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ప్రభుత్వం అధికడబ్బు మరియు గురించి సంజారు చేసే బట్టలు చేనేత పరిశ్రమ నాణ్యత పెంచుటలో పారిశ్రామికులకు నైపుణ్యం పెంచుటకు శిక్షణ కేంద్రాన్ని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయుటకు నిధులు సంజారు చేయాలని రాష్ట్ర చేనేత పరిశ్రామిక సహకార ఉపాధ్యక్షులు శ్రీ సంబయ్య పాల్గొన్నారు.

హనుమకొండ హిలాన్సూపర్ బజార్ అధ్యక్షులు శ్రీపతి జయహరిపాలరావుగారు 19 చేనేత సహకార సంఘములకు రు. 1,81,000 షేరు క్యాపిటల్ అప్పు మరియు రు. 2,32,500 షేరు అడ్వాన్సుగా 28 చేనేత సహకార సంఘములకు రుణపత్రాలు పంచారు. దీనివలన 2,268 పారిశ్రామికుల జీవనోపాధి పెరుగు వడుతను.

సహకారశాఖ కిషరంగల్ జిల్లా చేనేత పారిశ్రామిక సహకార్య అధ్యక్షులు శ్రీ గూడూరు మల్లయ్య అధ్యక్షత వహించారు. ప్రారంభమున అసిస్టెంటు డైరెక్టరు చేనేత జవుళి పరీక్షణల శాఖ వరంగల్ శ్రీ యస్. రాఘవరెడ్డి అతిథులకు స్వాగతము తెలిపారు.

డెవలప్‌మెంట్ ఆఫీసరు చేనేత మరియు జవుళి పరీక్షణల శాఖ, వరంగల్ శ్రీ ఇ. వి. రమణారావు వందనమర్పణ చేశారు.

సహకార పౌర సంబంధశాఖ వారిచే చిత్ర ప్రదర్శన జరిగింది.

ఎం.ఫిల్ డిగ్రీ ప్రదానం

తెలుగులో థిసిస్ వ్రాసిన శ్రీ సి. రమణ

తప్పిపోయినాడు

కురవ ఆనందపాలి, ఎత్తు సుమారు 5'-4" ఇల్లు విడిచి వెళ్లినది. 30-1-82. అమ్మ, నాన్న, అంటి అందరు చాల బాధపడు చున్నారు. వీరు ఎక్కడ ఉన్నను వెంటనే ఇంటికి రావలెను. లేకున్న నాదగ్గర కొచ్చి విస్తేనా అనవలెను. కురవ వెంకటవతారపు, పోస్టు మాస్టరు, సిద్దిపేట.

రుణములు

తనఖా/తాకట్టు/హామీతో/లేకుండా రుణములు అందించును. వివరాలకు ఇంగ్లీషులో వ్రాయవలెను. వివరాలకు ఇంగ్లీషులో వ్రాయవలెను అడ్రస్ వ్రాసిన, స్టాంపులుగల కవరు పంపండి.

Satna Syndicate Banker
Satna - 485001 (M.P.)

ఉద్యోగము

నిరుద్యోగులు, ముఖ్యంగా చదువు కొన్నవారికి మరియు ఆదాయం లేని వారికి ఒక గొప్ప అవకాశం. మీరు వున్న పట్టణంలో ఇప్పుడు మీకు ఉద్యోగం లభిస్తుంది. నెలకు రూ. 500-వరియు ఆపైన జీతం లభిస్తుంది. వివరాలకు బాక్స్ నెం. 393, ఆంధ్రపత్రిక, హైదరాబాదు కు వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి. డివిజన్. నిజామాబాద్.

రిఫరెన్సు : ఈ కార్యాలయం నోటీసు Lr. No DB/T1/5642/10 తేది : 30-1-82

విషయం : జగిత్యాల-ఆర్మూరు రోడ్డునందు మైలు 34/2 వద్ద హైవేడ్ డ్రైనేజీ నిర్మాణంలో పెద్దవాగునదీ కడ్డంగా వున్నవంతెన పై 1982-83 సంవత్సరంలో బోల్టువేసుట గుత్తఅమ్మకం నోటిఫికేషన్‌కు పై అమ్మకం నోటిఫికేషన్‌కు సంబంధించి క్రింద గల సవరణ చేయబడింది.

అమ్మకం స్థలం (పట్టికలోని కాలం నెం. 5)	డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) వారి కార్యాలయం, స్పెషల్ సబ్‌డివిజన్ నిజామాబాద్	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) డివిజన్ వారి కార్యాలయం, నిజామాబాద్
అమ్మకం నిర్వహించు అధికారి పేరు (పట్టికలోని కాలం నెం. 7)	డివ్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) స్పెషల్ సబ్‌డివిజన్ నిజామాబాద్	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) డివిజన్, నిజామాబాద్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (పబ్లిసిటీ)
ఆర్. అండ్ బి. డివిజన్, నిజామాబాద్.

DIPR No. 320/Advt/C/2/82

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్

నోటిఫికేషన్

1981-82 సం. నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైద్య కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశం

1981-82 సం. నందు యూనివర్సిటీ వారు ఒక్కొక్క వైద్య కళాశాల కెదురుగా చూపిన విధంగా పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ మరియు డిప్లమా కోర్సులలో సీట్లు [illegible] నిండబడును.

Osmania University/Kakatiya University area.

1.	Osmania Medical College, Hyderabad.	D.A. 1 [OC], DMRD-1 [OC], D.D.- [SC] D.O. 1 [OC], M.D. [Phy.] 1 [BCD], DCP 2 [OC], M.D. [Micro] 1 [OC], M.D. [Pharm] 1 [BCB], M.D. [R.D.] Common Course Open to all candidates in the State — 1
2.	Gandhi Medical College, Hyderabad.	D.A. 1 [OC], M.D. [Obst.] 1 [ST], D.G.O. 1 [BCA and 1 ST], M.D. [Phy.] 1 BCD.
3.	Kakatiya Medical College, Warangal.	DMRD 1 [OC], DGO 1 [OC], M.D. [Phy.] 1 [OC].

Andhra University/Nagarjuna University area.

1	Andhra Medical College, Visakhapatnam.	DCH 1 [OC], DTCD 1 [OC], DO 1 [OC], M.D. [Obst.] 1 [ST], DGO 1 [OC], M.S. [Anatomy] 1 [OC], M.D. [VD] Common Course open to all candidates in the State-1
2.	Guntur Medical College. Guntur.	D.O. 1 [BCD], DGO 1 [OC], DFM 1 [OC], M.D. [Phy] 1 [OC], M.D. [Pharm.] 1 [OC].
3.	Rangaraya Medical College, Kakinada.	M.S. [Ortho.] 1 [OC], DGO 1 [BCB], M.S. [Anatomy]-1 [ST], DMRD 1 [OC], D.D. 1 [OC], DFM 1 [BCD], M.D. [Pharm] 1 [OC].

Sri Ventateswara University area.

1.	Kurnool Medical College, Kurnool.	M.D [Bio-Chem] 1 [OC], M.D. [Phy.] 1 [OC], D.L.O. 1 [SC].
2.	Sri Venkateswara Medical College, Tirupati.	D.C.P. 1 [SC], M.S. [Anatomy] 1 [BCA], D.F.M. 1 [ST], D.D. 1 [OC], D.G.O. 1 [OC].

1981-82 సంవత్సరం పోస్టుగ్రాడ్యుయేట్ ప్రవేశపరీక్షకు హాజరైనవుండిన అభ్యర్థుల ఎన్నికసంఘం ఎదుట ఇంటర్వ్యూనకు హాజరైనను లేదా హాజరు కాకున్నను మరియు మేనేజ్‌మెంటు (గ్రాడ్యుయేటు కోర్సులందు ప్రవేశించినను కూడా పైన చెప్పిన జాబితాకు మరియు ఏర్పడబోవు జాబితాకు స్వయంగా హాజరు కావలెను. ఇట్లు కోర్సులందు నుండివరకే అభ్యర్థులు చేరినందువల్ల ఏర్పడే జాబితా మరియు కోర్సులు మార్చుకోవలసిన ఏర్పడే జాబితా కూడా అదే రోజున ప్రకటించబడును. ఎన్నికై వుండి రుసుము చెల్లించని అభ్యర్థులు, రుసుము చెల్లించి 6-2-1982 నాటికిముందు సరిగా చేరని అభ్యర్థులు మరియు కోర్సులో చేరి తిరిగి ఉపసంహరించుకోబడిన అభ్యర్థులు పై కోర్సులకు ఎన్నిక నిమిత్తం పరిశీలింపబడరు.

పై కోర్సులయందు మరియు ఏర్పడబోవు జాబితాయందు చేరగోరు అర్హులైన అభ్యర్థులు ప్రతి యూనివర్శిటీ ప్రాంతానికి చెందిన కళాశాలవద్ద కుంటూ క్రింట చెరిపిన తేదీలలో ఉ. 10 గం. లకు స్వయంగా హాజరు కావలెను.

(1) ఉస్మానియా/కాకతీయ యూనివర్శిటీ ఏరియా — 28-2-82 ఉస్మానియా వైద్య కళాశాల హైదరాబాద్ (స్థానికమరియు కామన్ కోర్సులకు)

(2) ఆంధ్ర / నాగార్జున యూనివర్శిటీ ప్రాంతం — 1-3-82 రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ

(3) శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతం — 3-3-82 కర్నూలు వైద్య కళాశాల, కర్నూలు

పై తేదీలలో ఉదయం 10 గం. ల తర్వాత మెంబర్ సెక్రటరీ తమ నందర్శనకు పిలిచిన అభ్యర్థులు మాత్రమే హాజరైనవుడు వారి వంతు వచ్చినవుడు ప్రతిభ గల వంటి ఎన్నికనకు పరిశీలింపబడుదురు. వారి ఎన్నిక నిర్ధారణ చేసిన వెంటనే రుసుము చెల్లించవలెను. వారికి ప్రస్తుతం సీటు ఏర్పడినప్పుడు అది రద్దు పర్చబడును.

(సం) పి. ఎస్ ఆర్. కె. హరిన ధ్,
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్

DIPR No. 103/Advt/C2/82

1	2	3	4	5	6	7	8	9	10
	అనంతపూర్ జిల్లా								
27.	ఉరవకొండ వద్దగల మార్కెట్‌యార్డునందు 30 ఎం ×12 ఎం సైజుగల గోదామునకు ట్యూబులర్ ట్రస్సులు సరఫరా చేసి బిగించుట.	—	875	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఉరవకొండ	52	అసిస్టెంట్ ఇంజనీరు [మార్కెటింగ్] హెచ్.నెం. 7/65 వికాస్‌నగర్	-డిటో-	-డిటో-	ఎల్.ఎస్
28.	ఉరవకొండ వద్ద గల మార్కెట్‌యార్డునందు గల 4 నంబర్ల గోదాములకు (సైజు టెండరు షెడ్యూలునందు తెలుపబడింది) రోలింగ్ షట్టర్లు సరఫరా చేసి బిగించుట.	—	250	-డిటో-	27	-డిటో-	-డిటో-	-డిటో-	కె-2

1. టెండరు షెడ్యూళ్లు సరఫరాకై, పంపు దరఖాస్తులతోపాటుగా టెండరు పెట్టుటకుగల అర్హత యొక్క నిదర్శనమును, నిర్లక్ష్యంచిన టెండరు షెడ్యూళ్ల ఖరీదు క్రింద ఏదేని షెడ్యూల్డు బ్యాంకునుండి పై న 5వ కాలములో తెలిపిన ఇందుకు సంబంధించిన అధికారి మార్కెట్ కమిటీల చైర్మన్/వర్కస్ ఇన్‌చార్జ్ వారిపేర్న డిమాండు డ్రాఫ్టులను పొంది జతపర్చి 7వ కాలమునందు చూపిన అసిస్టెంట్ ఇంజనీరు, (మార్కెటింగ్) వారి చిరునామాకు పంపవలెను. టెండరు షెడ్యూళ్ల ఖరీదు తిరిగి ఇవ్వబడదు.
2. టెండరు షెడ్యూళ్ల సరఫరా కోసం పంపు దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేది : 27-2-1982
3. టెండరు షెడ్యూళ్ళు 7వ కాలమునందు చూపిన ఇందుకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీరు (మార్కెటింగ్)నుండి 2-3-82 నుండి 3-3-82 వరకు ఆఫీసు పని వేళలయందు పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు.
4. షరతులతో కూడిన టెండర్లు పరిశీలింపబడవు. ఏకారణం తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించుటకు గాని లేదా టెండర్లు పూర్తిగా లేదా పాక్షికముగా తిరస్కరించుటకు గాని - పనిని విభజించి వివిధ ఏజన్సీలకు పనిని అప్పగించుటకు డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్/ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారికి అధికారం గలదు.
5. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలయూనిట్లు మరియు నిరుద్యోగ ఇంజనీర్లు వగైరాలవారు ప్రభుత్వమండి ధరావతు సొమ్ము చెల్లించమండి మినహాయింపు పొందియున్నప్పటికీ వీరు ఈ పనులకు ధరావతు సొమ్ము చెల్లించవలసి వున్నది. ఎందుకంటే పనులు ప్రభుత్వమునులు కావు - అవి అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీలకు చెందినవి.
6. ధరావతు సొమ్ము లేకుండా అందుకోబడు టెండర్లు మరియు పరిష్కార విధంగా లేని టెండర్లు వెంటనే తిరస్కరించబడును.

(సం) కె. పొరంగపాణి, B.E., M.I.E.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (మార్కెటింగ్)

DIPR No. 335/C2/Advt II/82

విశ్వహిందూపరిషత్ దక్షిణాది రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కిరీడ్ ... పురంలో ప్రతినిధులతో విశ్వహిందూపరిషత్ కార్యక్రమాలను వివరిస్తున్న దృశ్యం. పరిషత్ జిల్లా శాఖకార్యదర్శి పి. ఆదిశేషయ్య, శ్రీ ... తదితరులు, పట్టణ శాఖ అధ్యక్షులు మేడానుబయ్య కూడా ఉన్నారు

నర్సులు, హెల్త్ విజిటర్లు, ఆయాలు పోరాటానికి దిగక తప్పదు

కర్నూలు : ఫిబ్రవరి 21

"అన్ని ఆరోగ్యశాఖలలో ఉద్యోగులకు సెప్టెంబర్ గ్రేడ్ ఇచ్చారు. కాని మేము ఏం పాపం చేశాం కన్నాము మాకు ఇవ్వకపోయారని, ఆయాగా చేరినవారు ఆయాగా వస్తారా, హెల్త్ విజిటర్లుగానే మారల వదనీ విరమణ చేయవలసి వస్తుందని, మారి రాష్ట్ర ఉద్యోగులలో ఎల్.డి.సి. గా చేరి జిల్లా కలెక్టర్లుగా అంటినా వారు కూడా కొందరు. కలరని, మారి వారికి ప్రమోషన్- రాకుండా ఉండేందుకు వారి తల వ్రాతయని భావించి వూరుకోవాలా? లేకపోరాడి న్యాయంకోసం" సమ్మె జేయగలా అని రాష్ట్ర నర్సుల సంఘం కార్యదర్శి శ్రీ ... సరస్వతీదేవి సంఘ వార్షికోత్సవ సభలో మాట్లాడుతూ ప్రశ్నించారు. ధరలు పెరుగుతూ జీతాలు ... అలవెన్సు రు. 100 నుండి 200 కి పెంచాలని వారు కోరారు. ఒక ... ఆసుపత్రిలో పని ... నర్సుల ... వారికి కూడా ... అలవెన్సు రూ. 45 నుండి రూ. 70 కు పెంచాలని కోరారు. మరి విచిత్రమైన విషయం ఏదనగా రాష్ట్రంలో ప్రతి ఉద్యోగికి హెచ్.ఆర్.ఎ. ఇస్తారు. కాని వీరికి ఈ హెచ్.ఆర్.ఎ. ఇవ్వడంలేదు. మరి మేము ప్రభుత్వ ఉద్యోగులం కాదా? మాకు గృహాలు అవసరం లేదా? ఫ్లాట్‌ఫారాలు కావాలా? అని ప్రశ్నించారు. ఒకే అర్హతవున్న ఆసుపత్రులలో పనిచేసే తోటి నర్సుల నూతరి వారికి దోబీ అలవెన్సు, రెంటల్ అలవెన్సు ఫెస్టివల్ అలవెన్సు, యూనిఫారం అలవెన్సు, చివరకు ఎల్.టి.సి. కి కూడా వారు అర్హులు కాదని ప్రభుత్వం వారు వారిపై పరతి తల్లి ప్రేమ చూపుచున్నదే కాని పైవాటిలో ఏవి వారికి అవ్వడం లేదని కాబట్టి ఈ న్యాయపరమైన కోర్కెలకై వారు న్యాయపోరాటం శాంతి పూర్వకంగా పోరాడడంలో తప్పులేదని ఆశ తెలిపారు.

ఒకే సంస్థలో కలసి పనిచేసే ఏ.ఎన్.యం. లు హెల్త్ విజిటర్లను విభజించు, పాలించు అనే పద్ధతిలో వారికి కొంత టార్గెట్ పెట్టడంలో వారిలో వారికి పోటీ ఏర్పడ్డాలంటున్నారు కాదని వారు ... పోలికలపేరుతో పనిచేసే వారి వృత్తి ధర్మం నెరవేరుస్తారని ఆశ తెలిపారు.

సాధారణంగా వారి వృత్తి మారుమూల గ్రామాలలో వుండే ప్రజలకు కుటుంబ నియంత్రణ గురించి తెలిపి వారికై ఆయా పల్లెలలో వారితో కలసి నైట్ హాల్టులు చేయాల్సి వస్తుందని, అలాంటప్పుడు వారి రక్షణకై వారికి ఒక ఆయా గాని ... హెల్పర్ గాని తోడు ఇవ్వాలని వంటరి స్త్రీ ఎలా నిద్రిస్తుంది వారాలు గ్రామాలలో ఇండ్లలో వున్న స్త్రీలకే ఇవ్వాడు రక్షణలేదుకదా అలాంటిది వారు వంతిరిగా కొన్ని మైళ్ళు నడవని వారి ఉద్యోగ ధర్మం చేయడం చాలా దుర్భరంగా వున్నదని శ్రీమతి సరస్వతీదేవి తెలిపారు.

వారికి ఉద్యోగ భద్రత కూడ లేదని ఎన్నో సంవత్సరాలు అనుభవంవున్న వారికి కూడ ఉద్యోగం నుండి తొలగించారని కూడ వారు పేర్కొన్నారు.

ఏ ఉద్యోగికి వుండని రోజులు వారు పూర్తిచేయాలని, నెలలో అధికంగా 24 రోజులు డ్యూటీ చేయాలని భార్య పిల్లల సంసారం వున్నవారికి ఎలా సాధ్యమవుతుంది? నెల్లాల్లు ప్రతి గ్రామం చుట్టూరావడం కాబట్టి నెలకు 20 రోజులు వుంటే కొంత బాగుంటుందని అందుకే ప్రభుత్వం వారి డ్యూటీ ప్రోగ్రాం 24 నుండి 20 కి తగ్గించవలసినదిగా అని కోరారు.

కొన్ని సంస్థలో వారికి క్యాజువల్ లీవు 15 రోజులు వున్నదని మరికొందరికి 35 రోజులు వున్నదని ఇలాకాకుండా అందరికి 50 దినాల క్యాజువల్ లీవు ఇవ్వాలని వారు కోరారు.

సరుద్యోగం గురించి తెలుపుతూ ప్రభుత్వం వారు కొందరికి రిజర్వు పోస్టు మంజూరు చేసింది. కాని ప్రతి జిల్లాలోను వున్న ఖాళీలను వెంటనే పూర్తి చేయాలని కోరారు.

ఉద్యోగంలో వుంటూ చనిపోయిన వారికే ఫ్యామిలి బెనిఫిట్ ఫండు కింద రూ. 10 వేలు ఇస్తున్నారు. కాని ఉద్యోగి ఎన్నో సంవత్సరాలు కష్టించి ఆయ క్రమంగా ఇబ్బందిపడి రిటైర్ అయిన ప్రతి ఉద్యోగికి కూడ ఈ రూ. 10 వేలు ఇవ్వాలని వారు కోరారు.

ఏర్పాట్లు చేయాలని, ఇదే సమస్యపై జిల్లా యస్.జి.వో. అధ్యక్షుడు శ్రీ బి. ... కార్యదర్శి శ్రీ ఆర్.కె. ... తదితరులు కూడా పాల్గొంటారు.

ఎప్పుడు గ్రామ గ్రామాలు తిరిగే వారికి వారి స్వంత ఇంటి విషయం ... చేసుకొనే తీరిక ఉండదని, అందుకే ప్రభుత్వంవారు వారికి కూడ ప్రతి జిల్లాలో కాలనీలు నిర్మించి ప్రతి ఉద్యోగికి ఒక గృహం నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

ఎప్పుడో పాత జనాభా ప్రకారం 1 లక్ష జనాభావున్న ప్రతి పట్టణానికి 72 బెడ్స్‌గల ఆసుపత్రి లేదు 15 ఎ. ఎన్. యం. ఏర్పాటుచేశారని ప్రతి 10 వేలకు 1 ఏ.ఎన్.యం. ఏర్పాటు చేశారని, కాని జనతా పాలనలో రాజనారాయణగారు వర్క్ ఫర్ వర్క్స్ స్కీమ్ అని ప్రవేశపెట్టి ప్రతి 5 వేలకు 1 ఏ.ఎన్.యం. నా ఏర్పాటు చేశారని కాని 71వ జనాభా 4 కోట్ల 35 లక్షలని అప్పుడు 4350, ఎ.ఎన్.యం. లు 1632 హెల్త్ విజిటర్లు వుండే వారమని కాని 81వ సంవత్సరములో 5 కోట్ల 10 లక్షలు ఉన్నారని అప్పటి వారితో వున్నారని జనాభా పెరిగిన వారి ఉద్యోగుల సంఖ్య పెంచలేదని శ్రీమతి సరస్వతి దేవి తెలిపారు.

ఆంధ్ర ప్రదేశ్ ఏ. యన్. యం. ల యిడ్వైఫ్స్ (ఆయాలు) వారిదుస్థితి హెల్త్ విజిటర్ల వార్షికోత్సవం స్థానిక యన్.జి.వో. హాలులో జరిగినది.

ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ టి. మునిరత్నంగారు విచ్చేశారు. స్టేట్ సెక్రటరి శ్రీమతి బి. సరస్వతీదేవి సభకు అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కే. బి. రాజమణి, కార్యదర్శి శ్రీమతి యం. పద్మావతి ప్రసంగించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ టి. మునిరత్నం మాట్లాడుతూ అన్ని సంఘాలవారు మాదిరిగానే వీరుకూడ ఒక హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీగా ఏర్పాటు చేసుకుంటే ఏక్కడైనా మంచి స్థలం వారికై మార్కెటు రేటుకు కొటాయించు చేస్తానని వారికి తమ సిబ్బంది పనిచేయుచుంటుందని చెప్పారు.

తన విదేశ పర్యటన గురించి తెలుపుతూ, విదేశాలలో ఇద్దరికంటే ఎక్కువ పిల్లలున్నవారికి బ్యాంకుల్లో ఎక్కువ వెసులుబాటులో పనులు చేస్తారని, వారి పిల్లలకు సూళ్ళలో కూడా సీట్లు ఇస్తారని అట్టి నిర్బంధం కూడ మన జీవితంలో ప్రజలు పరవశులనేదిగా వున్న రాజధానిలో జరిగిన అన్ని జిల్లాల కలెక్టర్ల సమావేశంలో తన అభిప్రాయం తెలిపానని ఏ బృహత్ కార్యక్రమం అనుకున్నా చేయాలన్న ప్రభుత్వం కొంత కటినంగా అనుకున్నా పోస్తత్వ అది సఫలం కాదని అన్నారు.

డాక్టర్ శ్రీ కే. యస్. ప్రకాశరావు, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ ప్రభుత్వ హెల్త్ సెంటర్సు డి.యం.హెచ్.ఒ. డాక్టర్ యస్. దామోదర్‌గౌడ్ అడిషనల్ డి.యం.హెచ్.ఒ. డాక్టర్ శ్రీ జి. సుబ్బారెడ్డి శ్రీమతి పరుపల్లమ్మ, జిల్లా ఏ.ఎన్.యస్. హెల్త్ అధ్యక్షుడు శ్రీ బి. లంబోదరం కార్యదర్శి ఆర్. కె. పరిమళరావు రాయలసీమ గవర్నమెంటు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి యం. పద్మావతి తదితరులు పాల్గొన్నారు. (కం)

దొంగను దొంగే పట్టాలి!

నంద్యాల, ఫిబ్రవరి 21

దొంగలను పట్టుకునేందుకు దొంగలే పోలీసులకు ఆచూకీ ఇచ్చిన అపూర్వమైన సంఘటన వెలుగులోకి వచ్చింది.

నంద్యాల కడప జాతీయ రహదారిపై ఇటీవల హైదరాబాద్ నగరి బస్సు ప్రయాణికులను గుర్తు తెలియని నేరస్తులు దోచుకున్నారు.

ఈ దోపిడి ఘటనని పట్టుకునేందుకు నంద్యాల డి. ఎస్. పి. శ్రీ కాశీనాథ్ మాజీ నేరస్తులైన చెంచుల సహాయం కోరినట్లు తెలిసింది. పోలీసుల సాయంతో చెంచులు గురువారం కొన్ని నిర్జన ప్రదేశాలపై దాడులు జరిపారు. వారి ఆచూకీకి సంబంధించి గట్టి ఆధారాలు ఇచ్చారు.

బస్సు దోపిడి దొంగలను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు హామీఇస్తున్నారు.

శ్రీ కాశీనాథ్ ఇక్కడకు సమీపంలోని పాన్యంలో మాజీ నేరస్తులైన చెంచులకు పునరావాస కార్యక్రమాన్ని చేపట్టిన విషయం పాఠకులకు విదితమే.

ఎ. పి. కనీస వ్యవసాయ కూలీల కమిటీ

భూమిలేని ప్రతి వ్యవసాయకూలీకి ఒక ఎకరం మాగాణి, రెండున్నర ఎకరాల మెట్ట భూమిని ఇవ్వగల్గితే ప్రభుత్వం కనీస వ్యవసాయ కూలీ కనీసం అమలుకు శ్రీ ఎన్. నాగప్ప తెలియజేశారు.

పంటలు, పశు, గుడిసెల భీమా పథకాలు వృద్ధాప్య పెన్షన్లు, ప్రావిడెంటు ఫండ్ సౌకర్యాలు నిర్బంధ విద్య విధానం ప్రతి గ్రామంలోను ప్రవేశ పెడుతున్నట్లు, ఈ విషయాలపై పరిశీలనకై ఒక బృందాన్ని కేరళ, హర్యానా, పంజాబ్, ప. బెంగాల్ రాష్ట్రాలకు పంపనున్నట్లు శ్రీ నాగప్ప పత్రికా విలేకరులకు తెలిపారు.

వ్యవసాయ కూలీలు వారి ఇబ్బందులను, సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చినట్లయితే నిజంగా అయిన విజ్ఞప్తి చేశారు.

కర్నూలు ఛారిటీ ఫిల్మ్ కళాశాల విద్యార్థుల సమస్యలు జిల్లా ఛత్రదాలు చట్టాన్ని అల్పసంఖ్యాక చట్టాలను తొలగించాలని, పెండింగ్ బిల్లులను పెంచాలని కోరుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేసింది.

భూగర్భ పరిశోధనకై విజ్ఞప్తి

రాయలసీమలోని ఖనిజ సంపదను వెలికి తీసేందుకై భూగర్భ పరిశోధన జరపాలని కమ్యూనిస్టు పార్టీ కర్నూలు విభాగం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

ఈ ప్రాంతంలో ఉద్యోగ వసతి కల్పించుటకై భారీ పరిశ్రమలను స్థాపించాలనీ, నిరుద్యోగులకు నెలకు 200రు. భృతి నివ్వాలనీ, ప్రభుత్వ రిగ్గులను (పోడ) ఉపయోగించు కొనడానికై ఒర్వకల్లు ఫిర్కాకొంతాలపాడు వద్ద కుందూనదిపై రిజర్వాయరును నిర్మించాలని ఇటీవల జరిగిన సి.పి.ఐ. మహాడు లోజల సమావేశం కోరినది.

కర్నూలు పట్టణంలో న్యాయకళాశాలను ప్రారంభించాలనీ, ప్రభుత్వఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు భవనాలను నిర్మించాలనీ, పత్తికొండ, ఎమ్మిగనూరు తాలూకాలకు నీటి వసతి కల్పించుటకై రాజోలి బండకుడి కాలువ చేపట్టాలనీ, ఈ ప్రాంతంలోని దుర్భిక్ష నివారణకై శ్రీశైలం కుడి, ఎడమ బ్రాంచి కాలువల నిర్మాణాన్ని సత్వరమే చేపట్టాలనీ, సభ డిమాండ్ చేసినది.

రాయలసీమలో ఉద్యోగవసతులను పెంపొందించేందుకు శ్రీశైలం డాం పూర్తి అయిన నీటివ పేపర్, సిమెంట్, బోటు నిర్మాణం, ఆటోమొబైల్ విడిభాగాల పరిశ్రమలను అక్కడ ప్రారంభించాలనీ, నుంచినీటి సౌకర్యం పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సభ తీర్మానించినది.

శ్రీ చుండూరు రాయప్ప పార్టీ కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. (హి.స.)

కర్నూలు జిల్లా

'మతం మార్పిడిని సహించరాదు'

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 21:

హిందూమతంలో భిన్నత్వంలో ఏకత్వం కలదని, మత మార్పిడులు సహించరానివని విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ అయిన పై విధంగా అన్నారు. ఈసమావేశానికి అధ్యక్షత వహించిన న్యాయవాది శ్రీ కర్రా సుబ్బారెడ్డి అధ్యక్షంగా దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న కారణంగానే మత మార్పిడులు జరుగుతున్నాయనారు.

శ్రీ ప్రవీణ చైతన్య ప్రసంగిస్తూ హిందూమత ధర్మాలు సనాతనమైనవి, సనాతనమైనవి, మహోన్నతమైన వన్నారు. హిందువులంతా కర ఐక్యరాని తమని రూపుమాపేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆయన కోరారు. శ్రీధర్. వి. సుబ్బారెడ్డి కూడా ప్రసంగించారు ఒరియంటల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఏ. ఎల్. మరి కార్జున శాస్త్రి వందన సమర్పణ చేశారు. (కం)

జీతాలు రాని అధ్యాపకులు

హైదరాబాదు, ఫిబ్రవరి 21 :

కర్నూలు జిల్లాలో 1981—82 విద్యా సంవత్సరంలో లోద్దిపల్లి, పాణ్యం, సంజామలలోని జిల్లాపరిషత్తు పాఠశాలలను గవర్నమెంటు జూనియర్ కాలేజీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో హైస్కూలు విభాగంలో పని చేయు ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్తు అధికారులు గాని, జిల్లా విద్యాశాఖాధికారి గాని 6 నెలలుగా జీతాలు చెల్లించకుండా వల్ల ఉపాధ్యాయులు అనేక బాధలకు గురియగు చున్నారని శాసన మండలి సభ్యుడు శ్రీ పి. భుజంగరావు తెలియజేయుచున్నారు.

గవర్నమెంటు జూనియర్ కాలేజీలు ప్రారంభించినందుకు గాను ఉపాధ్యాయులకు 6 నెలలుగా జీతాలు చెల్లించుటకు ఎవరూ బాధ్యత తీసుకోకపోవడం, కడు శోచనీయం. ఈ విషయంపై శాసనమండలి సభ్యుడు శ్రీ పి. భుజంగరావు రాష్ట్ర విద్యాశాఖాధికారులతో చర్చించారు. దానిపై డైరెక్టరీ అప్ ప్రెజెంటేషన్ వారితో చర్చించి ఆధన ఉత్తర్వులు పంపనున్నట్లు శ్రీ నాగప్ప పత్రికా విలేకరులకు తెలిపారు.

వ్యవసాయ కూలీలు వారి ఇబ్బందులను, సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చినట్లయితే నిజంగా అయిన విజ్ఞప్తి చేశారు.

కర్నూలు ఛారిటీ ఫిల్మ్ కళాశాల విద్యార్థుల సమస్యలు జిల్లా ఛత్రదాలు చట్టాన్ని అల్పసంఖ్యాక చట్టాలను తొలగించాలని, పెండింగ్ బిల్లులను పెంచాలనీ కోరుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేసింది.

జీతాలు రాని అధ్యాపకులు

కర్నూలు జిల్లాలో 1981—82 విద్యా సంవత్సరంలో లోద్దిపల్లి, పాణ్యం, సంజామలలోని జిల్లాపరిషత్తు పాఠశాలలను గవర్నమెంటు జూనియర్ కాలేజీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో హైస్కూలు విభాగంలో పని చేయు ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్తు అధికారులు గాని, జిల్లా విద్యాశాఖాధికారి గాని 6 నెలలుగా జీతాలు చెల్లించకుండా వల్ల ఉపాధ్యాయులు అనేక బాధలకు గురియగు చున్నారని శాసన మండలి సభ్యుడు శ్రీ పి. భుజంగరావు తెలియజేయుచున్నారు.

గవర్నమెంటు జూనియర్ కాలేజీలు ప్రారంభించినందుకు గాను ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించుటకు ఎవరూ బాధ్యత తీసుకోకపోవడం, కడు శోచనీయం. ఈ విషయంపై శాసనమండలి సభ్యుడు శ్రీ పి. భుజంగరావు రాష్ట్ర విద్యాశాఖాధికారులతో చర్చించారు. దానిపై డైరెక్టరీ అప్ ప్రెజెంటేషన్ వారితో చర్చించి ఆధన ఉత్తర్వులు పంపనున్నట్లు శ్రీ నాగప్ప పత్రికా విలేకరులకు తెలిపారు.

రిజర్వేడ్ ఎస్టిమేట్లు: నంద్యాల కౌన్సిల్‌లో తీవ్ర విమర్శ

నంద్యాల, ఫిబ్రవరి 21 :

ఇటీవల స్థానిక మున్సిపల్ కౌన్సిల్ నందు జరిగిన మున్సిపల్ అంచనా బడ్జెట్, మునిసిపల్ వర్కర్స్ కాలనీ ఇండ్లలోని బాత్ రూములను బాగు చేయుటకు, రోడ్డు మరమ్మత్తులు, యూరినల్ రిపేరీ, సెప్టిక్ ట్యాంక్, పొయ్యిళ్ళనాలు, మోరలగు అంశములలోగడ తీర్మానాలపై, పెరిగిన రిజైజుడు ఎస్టిమేటు మంజూరుపై సమావేశానికి హాజరయిన కౌన్సిలర్లలో కొందరు తమ పూర్తి అసంతృప్తిని కనబరిచారు. ఈ విషయంపై వలనపడ్డ కౌన్సిలరు శ్రీ ఎం. రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ కాలనీలోని బాత్ రూములను బాగుచేయుటకు ఇంజనీరింగు అధికారులు గత మే 18వ 92వ నెంబరు తీర్మానములో రు. 8500 కాగా, ప్రస్తుతం సదరు పనిని పూర్తి చేయుటకు పెరిగిన రిజైజుడు ఎస్టిమేటు రు. 10,800లు కావటంవల్ల తొలుతనే ఈ విషయం అధికారులు కౌన్సిల్‌కు తెలియ పర్చలేదని వుంటని ఆయన అన్నారు. ఏదైనా పనుల్లో తొలుత మునిసిపల్ చైర్మన్ దృష్టికి తీసుకొని పోయినట్లయితే పనులు చేయగలని, తర్వాత కౌన్సిల్ ఆమోదం జరుగుతుందని ఆయన అన్నారు.

7వ వీధిలోని కాంక్రీటు రోడ్డు వేయుటకు రూ. 29,850లు కాగా, పెరిగిన రిజైజుడు ఎస్టిమేటు సరాసరి రు. 43,600లకు చేరుకోవటం వల్ల మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖవారు రోడ్డు పైన తిరిగి రోడ్డును నిర్మించి రెండు రోడ్ల ఒకే వీధిలో నిర్మిస్తున్నట్లుంది. ఇలా ఒక పర్యాయం కౌన్సిల్ ఆమోదించిన ఎస్టిమేటు ఏకంగా మొత్తాలు పెంచి రిజైజుడు ఎస్టిమేటు కౌన్సిల్ ఆమోదించుటం,అనటం అది చాలా విడ్డూరంగా వుంది. ఇలా ప్రతి పనిని ఇంజనీరింగ్ వారు ఎస్టిమేటు తిరిగి రిజైజ్డ్ ఎస్టిమేటు ... రెండు పర్యాయములు మొత్తాలను ఆమోదించుటం వల్ల మునిసిపాలిటీ ఖజానాపై భారం పడుతుందని కౌన్సిలర్లు ప్రతిపాదిస్తున్నారని అయిన తెలిపారు.

కౌన్సిలర్లు శ్రీ కరణం ఇస్మాయిల్ సాహెబ్ మాట్లాడుతూ ఒక్కసారి ఆమోదించిన ఎస్టిమేటు తిరిగి ఆ ఎస్టిమేటు రు.5000లకు పైబడిపెరిగితే ఈ విషయంపై తిరిగి కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత ఆమోదం జరుగుతుందని చైర్మన్ శ్రీ నాగభూషణం పెట్టిగారు ఈ విషయం దృష్టిలో వుంచుకుని తీర్మానాలను ఆమోదం చేస్తూ రావాలని అన్నారు.

మున్సిపల్ అంచనా బడ్జెట్ పనుల వ్యయ సందర్భంలో డా. వై. వెంకోబారావు మాట్లాడుతూ, వాలా పాటుకు ఇండ్ల పన్నులు వాలా తక్కువ వేశారని,వీటిని అధికం చేసి మున్సిపల్ ఫండ్‌ను అధికం చేయాలన్నారు. ఇందుకు సమాధానంగా మున్సిపల్ కమీషనరు జవాబిస్తూ 1975నకు ముందు నిర్మించిన ఇళ్ళపై సంవత్సర బడుగులకై రెంట్ కంట్రోల్ లక్ట్ ప్రకారం భవన స్వంతదారులపై 6 శాతం మాత్రమే పన్ను వసూల చేయాలని నిబంధనలు వున్నాయని అంటువల్ల పట్టణంలో గల కొన్ని ఇళ్ళకు ఆమేరకు అస్తిపన్ను వసూలు చేయుటం జరుగుతుందని శ్రీ ఏ. రాజు వందల్ కౌన్సిల్‌కు తెలిపారు.

1981—82 సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనా 1982—83 సంవత్సరపు బడ్జెట్ అంచనా వివరాలపై కౌన్సిలర్లు పర్చలు జరిపినారు. శ్రీ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, కొందరు మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్లతో లాలూచీ పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినవి, అందువల్ల పనులు సరిగా వుండబోవని చెప్పగానే చైర్మన్ శ్రీ అత్మకూరు నాగభూషణం పెట్టి అందుకొని, అలా ఏదైనా రిపోర్టు ఇస్తే వెంటనే ఆ పనులు చేస్తున్న కంట్రాక్టర్లను మార్చివేసి, వేరేవారిని నియమిస్తామని తెలిపారు.

కమిషనరు శ్రీ వి. రామచంద్రుడు,మున్సిపల్ ఇంజనీరు శ్రీ మోహనరావు, కమ్యూనిస్టులకు ప్రతి కట్టడములు,రోడ్డు మరమ్మత్తుల పనుల విషయంపై చాలా వోపికతో సమాధానాలు ఇచ్చారు. కౌన్సిలర్లు తృప్తి పడినట్లు కనిపించలేదు. మున్సిపల్ చైర్మన్ శ్రీ నాగభూషణం పెట్టి కూడా కౌన్సిలర్లకు పైమాటలపై ఎంతో నచ్చ చెప్పారు. (కం)

కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఇటీవల కొత్తగా ఎన్నికైన శ్రీ యస్ సత్యనారాయణరెడ్డి

నంద్యాల శ్రీ అంజనేయ కోదండరామాలయం నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ నూకల వెంకటసుబ్బయ్య

కరువులోకి మ్యూనిస్సుపార్టీ సభ

కర్నూలు, ఫిబ్రవరి 21

కర్నూలులో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లాశాఖ ఏర్పాటుచేసిన ఇటీవల ఇక్కడ మూడు రోజుల పాటు జరిగాయి. ఈ మహాసభలలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి కార్య కర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర నాయకులు కె. వి. పుదిపాటి రామారెడ్డి, జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చుండూరు రామయ్య, లక్ష్మీరెడ్డి, సి. నాగేశ్వరరావు తదితర నాయకులే కాక అనేక మంది కార్యకర్తలు స్త్రీలలో పెద్దపూరేగింపు జరిగింది. ఆ పూరేగింపులో పార్టీ జెండాలు ఎగరవేస్తూ అధిక ధరలు రద్దాయి. ప్రజలకు రక్షణ కల్పించాలి, ప్రభుత్వం వెంటనే గడ్డి నుండి ... లి, ఇందిరా గాంధీ ... డుపడ, ... డుపడ్ అంటూ నినాదాలు చేస్తూ పుర వీధులలో పూరేగింపు చేశారు.

పబ్లిక్ వర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ మహాసభలు జరిగినవి. శ్రీ కె. వి. ఆదినారాయణ రెడ్డి గారు తన ఉద్దేశపూర్వక ఉపన్యాసంలో ఉద్యోగ సంఘాలకు ఎన్నికలు పెట్టవని, నిరుద్యోగం అధిక ధరలు పాన భంగాలు దోపిడీలు ఆరికట్టలేని ఈ ప్రభుత్వాలకి పోటీలు పెట్టి బుద్ధి చెప్పి సమర్థవంతమైన ప్రజాస్వామ్యం నెలకొల్పాలని రాయలు పిలుపునిచ్చారు.

ఆదోని నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ఆదోని పట్టణం ... ప్రజలు ... పట్టణం ... ఏర్పాటు చేస్తే ... ప్రజలు ... ఎన్నికలలో ... ఎన్నికలు, యం. యస్ పి, ఎన్నికలలో ప్రభుత్వం అప్పుడే ప్రజలలో వచ్చి వచ్చినదని ఏకీకృతించాలని వారు తెలిపారు.

ఆదోనీకపు ప్రజలు ఇందిరా నాయకులు చెప్పిన మోసపు వాగ్దానాలు నమ్మి, పడ్డని, జిల్లాలో రాజకీయ నాయకులు సంఘటితంగా ఏర్పడి ఆయా నాయకుల అధికత్వం కొరకు ఒక వర్గంపై మరొకరు బాంబులు, కత్తులు కటారులు ఉపయోగించుకుంటూ ప్రజలను ... అధ్యాయంగా చంపుకొంటూ చాలా శోచనీయమని, రాష్ట్రంలో శాంతి భద్రతలు రక్షణ లేకపోయిందని సమ్మాన్ని లాకవుటున్న భయంతో వారుండు వారుండు ... అలెక్టుచేసి ... జరిపిన వ్యక్తం చేసుకున్నదని ఆశ ప్రభుత్వం ప్రజాస్వామ్యం రక్షణ ఏవిధ కల్పిస్తున్నదని అంటూనే త్వరలో ఎన్నికలు వస్తే అమ్మ అయాయువు మాటలు కాస్త 20 సూత్రాలు సమస్యలని భరతపరిషత్తులో నొక్కి ... అమ్మ ... ఎలా మాటువేసి గద్దె ఎక్కిస్తారని శ్రీ చుండూరు రామయ్య నారి ఉన్నంతలో కార్య కర్తలను ప్రజలను గుర్తించి పనిచేయాలన్నారు.

ఇందిరా ప్రభుత్వానికి అన్నిరకాల ఆటంకాలు గావున్న పార్టి ఒక కమ్యూనిస్టు పార్టీయే అని, అది వచ్చే ఎన్నికలలో తప్పక పోటీచేసి ప్రజల సహకారం కొనుగోలుచేసి అధికారాన్ని సంపాదించుకుంటుందని ఆదినారాయణ రెడ్డి తెలిపారు.

జగిత్యాల డివిజనులో

పరిపంటకు తాటాకు దెబ్బలు

జగిత్యాల, ఫిబ్రవరి 21:

కరీంనగర జిల్లా జగిత్యాల తాలూకాలో పదిహేను ఎకరాల పరిపంటకు తాటాకు దెబ్బలు పోకడం వల్ల దిగుబడి తగ్గిపోనున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

జగిత్యాల,వెల్గటూర్,మల్యాల, రామాలయ పరిధిలో ప్రాంతాలలో ఈ తెగులు విస్తృతంగా వ్యాపించిందనీ, ఎర్రపంటలపాడి, ప్రధానంగా పండటం లేదనీ, జగిత్యాల ఆయకట్టు అభివృద్ధి ప్రాంతంలో దాదాపు 17,500 ఎకరాలలో రైతులు శనగపంట వేశారనీ, ఈ తాలాకు తెగులు పురుగులతో పరిమాణంలో పుండి రెక్కలుండటం వలన పంటను చుట్టేస్తున్నట్లు ఈ పురుగు పరిపోయి పక్కపొలాలలోనికి పోయి,అపంటప్రభావం తగ్గగనే తిరిగివస్తూ వేగంగా వ్యాప్తిచెందుతుందని రైతులు అందోళన చెందుతున్నారు.

ఈ పురుగు నివారణకు ఇప్పటికే ... ఎకరాలకు ... పురుగుమందు పిచికారీ చేయడం జరిగింది. ... రైతులు ... పురుగుమందు ... చేయడం ... రైతులు ... పిచికారీ చేయడం ... రైతులు ... పిచికారీ చేయడం ... రైతులు ... పిచికారీ

శ్రీ వేంకటేశ్వరాష్టకమ్

శ్రీ శ్రీనివ నగాల్పున్
శ్రీ శ్రీవాస భజింతుచిత్రూపనమా
శ్రీ శ్రీవేంకటుడవిన్
శ్రీ శ్రీ లక్ష్మీపతేల పేవింతు మిమున్
శ్రీ వేంకటేశగోల్పున్
శ్రీవ సానిధ్యిలాన లిన్మయరూపా
నీ వాత్మ్యాయము జూపునా
నీవేగోరుండవు మువిద్యిమ్ములయింతున్
శ్రీ వేంకటేశ తిరవేమల
సైవాస శ్రీనివాస భక్తిజనమునిం
ద్రాదాపి శ్రీపతేపా
నీవున్ నీకుంటమాని నినుగిలిపినమా
నీ వామ్యమున జూపింతువు
నీ వామ్యము వేంకటేశనిగని యుంటిన్
నీ పలివరమునాతోడన్
నీ పగిమున పదముజూపు నీకృపగిలటిన్
అలమేల అంగిమను వేంకట
చలపతి కృపాలవుబోడిని జల్లును నీపై
కులుకుచు కుంతలమ్ముల పూన్
జలజల శాలంగియాడి సరసతి సరసన్
అలసేలు నాథ నీపై
చలపతి శ్రీవేంకటేశ శరణంటిమమా
పరిపాలనగిలటి నిన్నున్
నిలచియు పదములనుగినగానిత్తువు
ముక్తిన్
పాలనీ తలనిలాలన్
జాలన్ నీ ప్రముక్కుబడులు శరణవుంటిన్
జాలనీ పడ్డికాపులే
చేలుగిభక్తులకుమోక్షమిత్తువు కృపతోన్
శ్రీపతి పద్మావతి
చెదాత్మా వేంకటేశ పేదస్తుత్యా
నీదేసరుల చేలుగంగియు
భూదేవిన్ మేలువుంటి భగినవమస్తే.

— శ్రీమతి చతుర్వేదుల శ్రీ మహాలక్ష్మి.

డాక్టరీ కబుర్లు

అనారోగ్య కారణాలు-2

అనారోగ్యానికి కారణ భూతములయ్యే భవుతిక కారణాలను వివరిస్తూ గాయములు ఏర్పడితే మనం చేయవలసిన వైద్య విధానాన్ని గురించి గత వారం తెలియజేశాను.

శరీరానికి నిప్పు అంటుకుంటే ?

మనం దాదాపు ప్రతిరోజూ పేపర్లలో ఎవరో ఫలానా స్త్రీ వంటచేస్తూ ఉండగా రకి నిప్పంటుకొని అస్పత్రిలో చేర్చబడ్డారనీ, అక్కడ అవో మరణించారు లేదా వార్డుని చూస్తూనే ఉన్నాం.

చాలా మటుకు ఈ నిప్పంటు కోవటాలు— అనవసరం లేదే చెప్పవలసి ఉంటుంది.

నిప్పు అంటుకొన్న వ్యక్తి పరిగెత్తటం జరుగకూడదు. అలా చేస్తే గాలిలోని ఆక్సిజన్ ప్రభావం వల్ల మంటలు త్వరగా మిగతా భాగాలకి విస్తరించే అవకాశం ఉన్నది.

అలా నిప్పంటుకున్న వారికి రగ్గుగాని కంబళిగాని లేక గోనెసంచిగాని కప్పి క్రింద పోర్లించటం అవసరం. ఒకవేళ అలా చేసేటప్పుడు మన గుడ్డలకి నిప్పంటుకుంటే మనమూ వారితో బాటు పోర్లవలసి వస్తుంది.

నిప్పంటుకొన్న వారిని వెంటనేమాస్తే వీలూ పెద్దగా కాలేదని పిస్తుంది. కాని కొన్ని గంటలు వ్యవధిలో బొబ్బలు ఎక్కటం జరుగుతుతలంది.

శరీరం కాలిన వారిని అశ్రద్ధ చేయకుండా అస్పత్రులలో చేర్చవలాలి.

అక్కడ ప్రత్యేక "బర్న్స్ వార్డులు" ఉంటు ప్రత్యేక చికిత్స లభిస్తుంది.

వైద్యులు శరీరం కాలిన చేయంట్నను పరిశీలించి వారి శరీరంలో కాలిన మేరను బట్టి ఫలానా డిగ్రీ బర్న్ అని చెప్పటం జరుగుతుంది. ఈ డిగ్రీలన బట్టి రోగి ఎంత అపాయకరమైనవ పరిస్థితిలో ఉన్నదీ తెలుస్తుంది.

చాలా ఎక్కువ మేరకు శరీరం కాలిన వారికి "ఇన్షాక్" (రక్తంలో కణాలన్నీ పోగు మిగిలిన ద్రవం) ఎక్కించ వలసిన అవసరం ఉంటుంది.

ప్లాస్మా మటుకేగాక, యాంటిబయాటిక్స్ ఈ రోగంకి వాడటం అవసరం. క్రిములు చేరటం ఆరోగులలో నర్వసాధారణం.

నీటిలో మునిగిపోవటం

నీటిలో మునిగి పోవటం వల్ల చాలా మందికి సకాలంలో సహాయం అందక ప్రాణాలు పోయి ఉంటాయిక వీళ్ళలో మునిగిన వారిని వెంటనే పైకి తీసి బోర్లించిన కుండ లేక గుండిగ మీద బోర్లా పడుకోబెట్టి పడుపుని రొప్పు మధ్య భాగం నొక్కవలసి ఉంటుంది. తర్వాత వూపిరి ప్రయాసలుగా వచ్చేంతవరకు లోగి నోటిద్వారా కర్చీఫ్ ఏదైనా పెట్టి మన నోటితో వూదాలి.

కరెంటు ముట్టుకోవటంవల్ల ఏర్పడే షాక్

మెయిన్ ఆఫ్ చేసి రోగిని క్రిందికిదించి, అర్టిఫిషియల్ రెస్పిరేషన్ పైన నొప్పిన విధంగా ఇవ్వవలసి ఉంటుంది. మెయిన్ స్విచ్ ఆఫ్ చేతికి చెక్కు, రబ్బర్ గ్లవ్స్ వాడి గాని వీరిని తాకటం మంచిదికాదు.

— డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

గ్రంథ సమీక్ష

వేదాంత పారిభాషిక పదకోశము

ఆంగ్ల గ్రంథం. రచన: శ్రీ గాదె అంకయ్య, క్రమలు 190పుటలు. వెల 5రూ ప్రతులకు—శ్రీగాదెంకయ్య, లక్ష్మీపురం—గుంటూరు2లభించునాయా కుప్రాయపరచు

ప్రతి శాస్త్రంలోనూ పారిభాషికపదాలు ఉంటాయి. అయా పరిభాషల అర్థాన్ని అభిప్రాయాన్ని తెలుసుకుంటేగానీ ఆయా శాస్త్రాలలోని విషయాలు బోధపడవు. వేదాంత శాస్త్ర విషయంలోనూ అంతే. వాలాంటి భావనిర్ణయాలను గురించీ, ఉపనిషత్తులను గురించీ అధ్యయనిస్తూ ఉంటారు. వాటిని చదివే శ్రోతలూ చాలా మంది ఉంటారు. ఉపన్యాసకులు ఎంతో సులభ పద్ధతిలో విషయాన్ని వివరించినా పారిభాషిక పదాలను వాడక తప్పదు. ఆ పదాల అర్థం తెలియక పోతే శ్రోతలూ ఉపన్యాసాన్ని విన్నా తగిన ప్రయోజనం ఉండదు అదేవల్ల బిజ్ఞానువుల కందరికీ పారిభాషిక పరిజ్ఞానం ఎంతో అవసరం సరిగా విషయాన్ని గమనించే రచయిత ఈవేదాంత పారిభాషిక పదకోశాన్ని కూర్చారు.

ఈ గ్రంథాన్ని తెలుగులో రచిస్తే ఒక్క తెలుగు వారికే ఉపయోగిస్తుంది. అన్ని ప్రాంతాల వారికీ, అన్ని దేశాలవారికీ ఉపయోగకరంగా ఉండాలంటే ఆంగ్ల భాషలోనే ఉండాలని సంకల్పంతో శ్రీ అంకయ్యగారు దీన్ని ఆంగ్లంలో వివరించి ప్రకటించారు. ఇందలి పారిభాషికాలు వంద్వ్యాతాలు. అవి లోపునీ లిపి ఆంగ్ల భాషకు ఉపయోగించే లిపిలోనే ఇయ్యబడి ఆ పదానికి ఎదురుగా ఆంగ్లంలో వివరణ ఆంగ్ల వర్ణ క్రమాన్ని అనుసరించి ఉన్నది ఇందులో "అభావ" మొదలు కొని "యోగ" అనే శబ్దం వరకూ వేదాంతానికి సంబంధించిన పదాలు, వాని వివరణ ఉన్నది రచయిత ఉపనిషత్తులు మున్నగు వానిని బాగా పరిశీలించి ఆయా వివరణలను సప్రమాణంగా చూపారు.

ఇది రెండవ ముద్రణ. తొలిముద్రణ అచ్చిన్నల ఆదరణ పొందడం వల్ల, రచయిత లూ ముద్రణలో విషయాలను విస్తరింపజేసినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రులే కాకుండా ఇతర ప్రాంతాల వారికీ, ఇతర దేశాల వారికీ కూడా వేదాంత పరిభాషలను సులభంగా తెలుసుకొనటానికి ఈ గ్రంథం బాగా ఉపయోగిస్తుంది.

— బులుసు వేంకటరమణయ్య.

ప్రేమ లేఖలు

(శ్రీ శేషేంద్ర కవితా సంకలనం) పుటలు 22+62 పుటలు. వెల 7 రూ. ప్రకాశకులు. ఇండియన్ లాంగ్వేజెస్ పబ్లిషర్స్, హైదరాబాదు— 500012. ప్రతులు దొరుకు చోట్లు. 1. విశాలాంధ్ర బుక్‌హౌస్, విజయవాడ— బ్రాంచీలు. 2, నవోదయ పబ్లిషర్స్, విలారు రోడ్డు, విజయవాడ 3. పి. ఎస్. ఎస్. బుక్‌షాప్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్. 4. ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, సికింద్రాబాద్.

ప్రజాకవి వంతులైన గుంటూరు శేషేంద్ర శర్మగారు సామాన్య విషయాలు అపలోకన చేసిన విజ్ఞులు ఎప్రదాయ కవిత్వానికి నవ్యకవితను కూడా నిరాటంకంగా అగించిన గొప్ప కవ్యకవులు. వీరి కవితలు ఇదివరకే సాహిత్య పత్రికల ఆదరాభిమానాలను మూటగట్టుకున్నవి. అట్టి కవితలలో ఈ "ప్రేమ లేఖలు" ఒకటి.

శేషేంద్ర శర్మగారి కవితలు తెలుగు వారికి మాత్రమే పరిమితమైనవి కావు. ఆ కవితల వైశిష్ట్యాన్ని మాధుర్యాన్ని ఇతరులకు కూడా అందించడానికి కొన్నిటికి ఆంగ్లంలోను, కొన్నిటికి హిందీ మున్నగు భాషల్లోనూ అనువాదాలతో కూడా అవి ప్రకటింపబడుతూ ఉంటాయి. ముఖ్యమైనది తోచిన వాటిని అరుణ అనువాదాలతోకూడా ప్రకటిస్తూ ఉంటారు. దీని హిందీ అనువాదం "ప్రేమపత్ర" శ్రీ హరివంశరాయ్ బచ్చన్ రచన. శేషేంద్ర కవిత వచన పద్య, గద్యాలలో ఉన్నందున ఇది చంపూ ప్రబంధంగా పేర్కొనబడింది. ఇందులో రెండు భాగాలు ఉన్నవి. మొదటి భాగం జీవన పత్రాలు. రెండవది ప్రేమ పత్రాలు రచయితమైనవంయాకాంక్షిస్తే ప్రేమలేఖలు.

పేరు మోసిన శేషేంద్ర శర్మగారి రచనా పద్ధతి వితలకు వేరే ఉదాహరణ అవసరం లేదు. రచనతోపాటు అకృతికూడా చాలా అందంగా తయారయింది. మంచి చిత్రం లూ చంచను ప్రత్యేకతను కూరుస్తున్నది. ఇది ఎపికలు హృదయాలను ఆకర్షించగలదనీ ఆశిస్తున్నాను.

— 'అంగీరస'

కామకోటి-రామకోటి

మూలం: రా. గణపతి — తెలుగు: కె. కామాక్షీదేవి

నర్మద - 2

శివ శివ అని చెప్పి చెప్పి వారు చెప్పుడుతూ ఉంది. శివజ్ఞానం మాత్రం కనపించడం లేదు. ఆ శివుడు అవాదికాలంగా వారు నొప్పి పెట్టకుండ 'రామరామ' అని చెప్పుకుంటూ తాళలోకాన్నాపడమే అక్కడికి పోయి వాని దగ్గిర పాటము చెప్పుకుంటూనే అని అంటూ కవియాత్రకు బయలుదేరి విళ్లారాత్మ బోధ స్వాములు.

శ్రీపాటమంతా గంగాస్నానానికి ఒకటే కోలాహలంగా బయలుదేరాలు.

వింతలో వింతగా జ్ఞానసిగారుని పురాణపత్రమని మాత్రం బయలుదేర వద్దని ఆజ్ఞాపించారు స్వామివారు. అవును. అంతా వాల్యక్యతో బయలుదేరిన స్వామివారు ఒక్కసారి ఆ బంధాన్ని త్రుంచివేశారు చేసుగా.

ఇకనైనా నేను కొంచెం జ్ఞానిగాపలదా!! కాశికి పోయినా కర్మమువదలడం లేదని ఈ పిల్లలు కూడా ఎందుకు? అని పనుత్కారంగా పనాట్లాడారు. జ్ఞానదిగ్గజ సిద్ధపురుషుడ్ని బిజ్ఞాదేహి" అని అన్నపూర్ణేశ్వరిని ప్రార్థించను గదా కాశికి పోయేది

వెలుగు లిత్తెవ్వారాయుకంగా మాట్లాడినట్లు ఉన్నా లోపలి లోతుల వెదిరెరుగనివారు.

జ్ఞాని అప్పుడు కూడ ఏ విధమైన చలనం లేకుండ ఉన్నాడు. పురు గురువులో ఒకటే యుద్ధం చేశాడు.

నన్ను పదేసుముద్రంలో పదలిపెట్టి పోతే అమ్మవారు ఎంతమాత్రమను నీకు జ్ఞానాన్ని అనుగ్రహించదు. స్వామివారు వాయందు వాత్సల్యం చూపించబట్టే నేను నిమ్మల్ని అలివానిస్తున్నాను. అప్పుడు వారుమాత్రం జ్ఞానికావలని బయలుదేరితే అమ్మవారు ఎందుకనుగ్రహిస్తుందని యుద్ధ భేరి మ్రోగించాడు.

వండు యువ్వని పరమేశ్వరుని మీద కునూరప్పనుడి కలిగిన కోపమువలె నున్నది వని కోపము.

స్వామివారు ఆర్ద్ర బ్రాదడుంతో వానిని చూచి చిందనవలె చల్లగా నవనవలు నవజల్లుమనమాట్లాడినారు! బాలా ఇదుడు పెద్ద పనను చేసుకుని వచ్చు వా దారిన వచ్చిరిచేలు. తరువాత రా. రాపలసిన పనయుపుపచ్చినపుడువచ్చిరీలవలసింది. వస్తావు. ఒక ముఖ్యమైన పని పూర్తి అయిన పిదప అన్నుకుండ వస్తావు.

ఒక బ్రష్టి పాతంతో రెండు పల్లని మాటలతో ఎదుటివారిని సమ్మోహనపరచే మంత్రశక్తి వారికున్నది. ప్రపంచమనుపలె బయలుదేరిన పిల్లవాడు దండాయుధపాణి పలె కోపించి బయలుదేరకుండ వారి పాదాలను పట్టుకున్నాడు. లోలోపల ఒకటే సంఘర్షణ, ఆ రోజు గురు వందనాన్ని గురించి చెప్పినప్పుడు జ్ఞానిని నడిగేవేత నన్ను మాత్రం చూపించివారు. ఇప్పుడు అదే విధంగా ఇంటరిగా వస్తావు వస్తావు అంటున్నారే!

వివరం చెప్పకుండానే క్షేత్రాటనానికి బయలుదేరారు విశ్వాధికులు. నొట్టనొట్టుదట యాత్రకు పూర్వాంగంగా రామేశ్వరం చిల్లారు.

